మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కారు కొనివ్వలేదని యువకుడు ఆత్మహత్య

**జగదేవ్‌పూర్, జూన్ 1 (ప్రభాతవార్త):** బిఎండబ్ల్యూ కారు తల్లిదండ్రులు కొనివ్వలేదని యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం వాట్లపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే... వాట్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మ కనకయ్య కుమారుడు బొమ్మ జాని(21) కొద్ది రోజుల నుండి తనకు బిఎండబ్ల్యూ కారు కొనివ్వాలని తరచూ తల్లిదండ్రులతో గొడవ పడేవాడని, పలుమార్లు తండ్రి తన ఆర్థిక పరిస్థితి గురించి సర్దిచెప్పినా వినకుండా పదే పదే కారు కొనివ్వమని కోరడంతో గతనెల 30వ తేదీన సిద్దిపేటలోని కారు షోరూంకు వెళ్లి మారుతి షిఫ్ట్ డిజైర్ కారు కొనిస్తామని చెప్పగా, యువకుని మారుతి కారు నచ్చకపోవడంతో తనకు నచ్చిన కారు కొనివ్వ లేదని మనస్తాపంతో అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగడంతో సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం ఆర్విఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 31వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు మృతిచెందాడు. మృతుని తండ్రి బొమ్మ కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## నర్సాపూర్‌లో ట్రాక్టర్ చోరీ

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** అర్ధరాత్రి ఒక ట్రాక్టర్ చోరీకి గురైన సంఘటన ఆదివారం నర్సాపూర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్సై బి లింగం కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. నర్సాపూర్‌లోని శివాలయం వీధిలో నివాసం ఉంటున్న ఎరుకలి అశోక్ చెందిన స్వంత ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 16 ఈ ఆర్ 4981 గల మహీంద్ర ట్రాక్టర్ ను ప్రతిరోజు వ్యవసాయ పనులకు వెళ్లి పనులు ముగించాక రాత్రి సమయంలో నర్సాపూర్ లోని నిర్మాణ దశలో ఉన్న మార్కెట్ యార్డ్ స్థలం ముందు పెట్టి ఇంటికి వెళ్లావని తెలిపారు. ఇదే విధంగా ప్రతి రోజు ట్రాక్టర్ ను అక్కడే పెట్టి వెళ్లావని తెలిపారు. ప్రతిరోజు మాదిరిగానే యథావిధిగా శనివారం రాత్రి ట్రాక్టర్ తో పనులు ముగించుకొని మార్కెట్ యార్డ్ స్థలం ముందు పెట్టి వెళ్లానని తెలిపారు. మరుసటి రోజు ఉదయం వెళ్లి చూసే వరకు ట్రాక్టర్ ఇంజన్ కనిపించడం లేదని వాపోయారు. ఈ మేరకు చుట్టుపక్కల తెలిసిన ప్రదేశాల్లో వెదికిన ఎటువంటి ఆచూకీ లభించలేదన్నారు. చోరీకి గురైన ట్రాక్టర్ యజమాని ఎరుకలి అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.లింగం తెలిపారు.

# హామీల అమలులో సిఎం రేవంత్‌రెడ్డి విఫలం

### -మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



కనకయ్య కుటుంబసభ్యులకు రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**వర్గల్, జూన్ 1 (ప్రభాతవార్త):** హామీల అమలులో సిఎం రేవంత్‌రెడ్డి ఘోరంగా విఫలం కాగా, గత ప్రభుత్వ పథకాలకు కోతలు పెడుతున్నట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. వర్గల్ మండలం తునికిమక్త గ్రామానికి చెందిన మృతుడు కనకయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండలఅధ్యక్షుడు వేలూరు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్‌తో కలిసి రూ.5 లక్షల చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వరంగల్‌లోని ఎల్కతుర్తిలో బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఘనంగా జరిగినప్పటికీ దురదృష్టవశాత్తు కనకయ్య మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కనకయ్య పిల్లలు అన్విక, శాన్వికలను రెసిడెన్షియల్ పాఠశాలలో చదివించడంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించగా, ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు.కార్యకర్తలు, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పిస్తూ ప్రతిక్షణం అండగా ఉంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి దొంగ కేసులు, దొంగ మాటలతో పబ్బం గడుపుకుంటుండగా, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, పంట రుణమాఫీ వంటి పథకాలు అటకెక్కినట్లు విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేయగా, జహీరాబాద్ ఆసుపత్రిలో సెల్‌ఫోన్ లైట్‌తో చికిత్స చేయడం సిగ్గుచేటని నిలదీశారు. కాగా గత కెసిఆర్ ప్రభుత్వానికి భిన్నంగా ఆసుపత్రుల్లో మందులు, సూదులు, డీజిల్ లేకపోవడంతో కాంగ్రెస్ పాలన తీరుకు అద్దం పడుతుందని ఎద్దేవ చేశారు. అయితే గజ్వేల్‌లో రూ.30 కోట్ల వ్యయంతో వంద పడకల మాతాశిశు ఆసుపత్రిని ప్రారంభించగా, వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు బాధపడుతూ మార్పు కోరుకుంటుండగా, ఐదేళ్లపాటు ఈ దరిద్రపు పాలన తప్పదని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్‌పి టిసి బాలమల్లు యాదవ్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేశంగౌడ్, నాయకులు రమేష్‌గౌడ్, వేలూరి కృష్ణారెడ్డి, భీమ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, లింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

### కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్

**హుస్నాబాద్ రూరల్, జూన్ 1 ,ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన అన్నోజు మమత, కందారపు స్వరూపలు ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లి బండ రాళ్ల మీద పడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలుసుకున్న కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారికి కేంద్రం నుండి రూ 2 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. ఆదివారం రోజున బాధితుల కుటుంబ సభ్యులు కరీంనగర్‌లో బండి సంజయ్‌ని కలవగా వారి మృతుకిగాను కారణం అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని విషయాలలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బండి సంజయ్‌ని కలిసినవారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి, గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ వీరవర రాములు, బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జగరామ వేణుగోపాల్‌రావు, సునాపత్ మోహన్‌నాయక్, సహదేవ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

## హరీష్‌రావుకు ఘన స్వాగతం



హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న బిఆర్‌ఎస్ నేతలు

**ములుగు, జూన్ 1 (ప్రభాతవార్త):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదివారం వర్గల్ మండలం తునికిమక్త గ్రామంలో ఒక కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న ములుగు మండల బిఆర్‌ఎస్ నేతలు మండల పరిధిలోని వంటిమామిడి వద్ద ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలను చూసిన హరీష్‌రావు వెంటనే కారు దిగి కార్యకర్తలను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జుబేర్‌పాషా, సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, కొమ్ము నవీన్, విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ హంస మహేష్‌యాదవ్, మామిడియాల శ్రీనివాస్, బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవర్ధన్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా మల్లికార్జునస్వామి జాతర

### పాల్గొన్న టిజి ఐఐసి చైర్మన్



మల్లికార్జునస్వామి జాతరలో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి

**కంది, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిద్రుప్ప గ్రామంలో శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. జాతరఉత్సవాలను పురస్కరించుకుని టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న నిర్మల జగ్గారెడ్డిని ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు నిర్మల జగ్గారెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## గోశాలను పరిశీలించిన ఆలయ అధికారులు

**కొమురవెల్లి, జూన్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి గోశాలను దేవాదాయ,ధర్మాదాయశాఖ కమిషన్ ఆదేశాల మేరకు ఆలయ అధికారులు ఆదివారం పరిశీలించారు. తోటబావి సమీపంలో గల గోశాలను ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణ, ఎఈవో బుద్ధి శ్రీనివాస్‌లు సందర్శించి పరిశీలించారు. గోశాల సంరక్షణకు ఈవో పలు సూచనలు,సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఈ సతీష్, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, సానిటేషన్ ఇంచార్జి సార్ల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోశాలను పరిశీలిస్తున్న ఆలయ అధికారులు



రేషన్ బియ్యం పంపిణీని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

## మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

**కొమురవెల్లి, జూన్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తుండడంతో పంపిణీ కార్యక్రమాన్ని ఆదవారం మండల బిజెపి అధ్యక్షురాలు భూర్గోజు స్వరూప, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు శ్రీరాములు, ప్రకాష్, దండు బాలచందర్‌లు పరిశీలించారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ కరోనా కష్ట కాలం నుంచి దేశ వ్యాప్తంగా పేదలకు ప్రధాన మంత్రి మోడీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని తెలిపారు. వర్షకాలం దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవడానికి ఇబ్బందులు పడొద్దన్న సదుద్దేశంతో ప్రధాని మోడీ జూన్, జూల్, ఆగస్టుకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారి పంపిణీ చేయాలని నిర్ణయించి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకే సారి పంపిణీ చేయిస్తున్న ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈగ కనకయ్య, వగలబోయిన నారాయణ, వల్లపురెడ్డి వెంకటరెడ్డి, నాగరాజు,పుట్ల కనకయ్య, బూరుగు కృష్ణ, తేలు కనకరాజు, రేషన్ కార్డు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నర్సాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని మంతూరు గ్రామంలో గ్రామస్తుల అధ్వర్యంలో నూతనగా ఏర్పాటు చేసిన హనుమాన్ దేవాలయ విగ్రహ ధ్వజ స్థంభం, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టా కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలను, గ్రామస్తులను చల్లంగా చూడాఇలని అదేవిదంగా పాడిపంటలతో సుభిక్షంగా ఉంచాలని ఆ భగవంతుడిని ఎమ్మెల్యే సునీతారెడ్డి వేడుకున్నారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు ఆమెను శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, రింగుల ప్రసాద్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్ కృష్ణాంజలి, జితేందర్ రెడ్డి, , రవికుమార్, సేనాధిపతి , తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడి తదితరులు



బోనాల ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

## ముగిసిన రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

### ఘనంగా సామూహిక బోనాల ఊరేగింపు

**నర్సాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఆలయనిర్మాణదాత బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా మాత ఆలయంలో శ్రీ రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా జరిగాయి. ఆదివారం చివరి రోజున సామూహిక బోనాల ఊరేగింపతో ఈ ప్రతిష్టా మహోత్సవాలు ఘనగంఠ ముగిశాయి. ఈ ప్రతిష్ట మహోత్సవాల కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మాతాకు ప్రత్యేక పూజలతో పాటు సామూహిక బోనాల ఊరేగింపును వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ దంపతులు విగ్రహ దాత బాసంపల్లి వర్షా కిరణ్ గౌడ్ దంపతులతో పాటు గ్రామస్తులు అందరూ కలిసి సామూహిక బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మేరకు ఈ ఉత్సవాలను గ్రామంలో ఒక జాతర లాగా భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఘనంగా జరుపుకున్నారు. అంతేగాక ఈ ప్రతిష్టా మహోత్సవాల్లో బాగంగా మాదవానందసరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రతిష్టాకార్యక్రమం నిర్వహించగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ తదితరులుపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు.ఈ మేరకు గొల్లపల్లి గ్రామంలో ఆలయ నిర్మాణదాత, బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ దంపతులు విగ్రహ దాత బాసంపల్లి వర్షా కిరణ్ గౌడ్ దంపతులతో అధ్వర్యంలో అంగరంగ వైభవోపేతంగా జరిగిన ఈ రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ జరిగింది.

## గణిత ఫోరం మండల కమిటీ

**చిన్నశంకరంపేట,జూన్ 1,ప్రభాతవార్త:** గణిత ఫోరం మండల కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షులుగా శివనాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రమోద్‌కుమార్, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా మాధవి, కార్యదర్శులుగా నరేందర్, రాజేష్, వినయ్, సలహాదారులుగా వేణు, అబ్దుల్ సమాద్‌లు, గౌరవ అధ్యక్షులుగా కర్రె పోచయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



గణిత ఫోరం మండల కమిటి

## నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే సహించేదిలేదు

### సిపి డా. అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని సీపీ డా॥అనురాధ అన్నారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీవిత్తనాలను అరికట్టేందుకు పోలీసు టాస్క్‌ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక టీమ్స్ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తన అక్రమార్కులపై పిడియాక్టు అమలు చేస్తామన్నారు. రైతులు విత్తన ప్యాకెట్లపై ఎక్స్పైర్ తేదీ, విత్తనాల వాడాల్సిన చివరి తేదీలను చూసి కొనుగోలు చేయాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా వ్యాపారం చేసే వారిపై నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులకు న్యాణమైన విత్తనాలు అందేలా ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు నప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం 8712667100 లేదా సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ 8712667445, 8712667446, 8712667447కు సమాచారం అందించాలని సిపి అనురాధ కోరారు.

## మున్నూరుకాపుల సంక్షేమానికి కృషి

### మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రాజేందర్



మహాసభ కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త :** మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం హైదారాబాద్‌లోని కాచిగూడలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా జిల్లాకు చెందిన ఆకుల రాజేందర్ పటేల్‌ను మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనకు నియామకం పత్రాన్ని మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్‌రావు అందజేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే సిద్దిపేట జిల్లా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆకుల రాజేందర్ పటేల్ మాట్లాడుతూ మున్నూరుకాపుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. మహాసభ ద్వారా ఉత్తమ విద్యార్థులకు పారితోషకాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. పేద ఆడ పిల్లల వివాహానిమిత్తం మహాసభ ద్వారా పుస్తెమట్టెలు, పట్టు చీర అందించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపు మహాసభను మరింత పటిష్టం చేసి ముందుకు సాగుతామన్నారు.

## బిజెఆర్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

### బాబుజగ్జీవన్‌రామ్ భవన్ జిల్లా అధ్యక్షులు ఎర్ర మహేందర్



నియామకంపత్రాలు అందుకుంటున్న నూతన పాలకవర్గం

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌లాంటి మహనీయులు చూపిన బాటలో నడుస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని బాబుజగ్జీవన్‌రామ్ భవన్ జిల్లా అధ్యక్షులు ఎర్ర మహేందర్, ఉపాధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఆదివారం పాలకవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎర్ర మహేందర్ గెలుపొందారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. నూతన అధ్యక్షులు ఎర్ర మహేందర్ మాట్లాడుతూ ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచేలా బాబు జగ్జీవన్‌రామ్ సంఘాన్ని తీర్చి దిద్దుతానన్నారు. తమపై నమ్మకం ఉంచి పాలకవర్గాన్ని ఎన్నుకున్నందులకు జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెఆర్ సంఘం సభ్యులు, మాదిగ కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, జూన్ 1. ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారి గంగరేణు చెట్టు వద్ద పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయన అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

### స్వామి వారికి ప్రత్యేక పూజుల చేసిన కవి అందెశ్రీ

మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామిని ప్రముఖ కవి అందెశ్రీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అలయ అధికారులు, అర్చుకులు తీర్థప్రసాదాలు,స్వామి వారి వస్త్రాలను అందజేశారు. అన్నదానానికి భక్తులు రూ.51116, 100116 విరాళం అందించారు.




కవి అందెశ్రీకి తీర్థప్రసాదాలు,స్వామి వారి వస్త్రలు అందిస్తున్న దృశ్యం

# అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ జరపాలి

### బిఆర్‌ఎస్ కౌన్సిలర్ల డిమాండ్



మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు

**సిద్దిపేట అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త :** సిద్దిపేటలోని గణపతికుంట నుంచి అక్రమంగా మట్టిని అమ్ముకోవడంపట్ల కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్, కెమ్మసారం ప్రవీణ్, ఎడ్ల రవీందర్‌రెడ్డి, సాయన్నగారి సుందర్, నాగరాజురెడ్డి విలేకరులతో మాట్లాడారు. అక్రమ మట్టి దందా ఎవరి కనుసన్నుల్లో నడస్తుందని.. ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. అభివృద్ధి పేరు చెప్పుకొని అడ్డదారిలో డబ్బులు సంపాదించుకుంటున్న కౌన్సిలర్ శ్రీదేవిబుచ్చిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పేరు చెప్పి అక్రమంగా మట్టి దందా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. మట్టి అవసరం ఉంటే రైతులు తీసుకెళ్తారు గానీ కాంగ్రెస్ నాయకులకు ఏమి పని అని ప్రశ్నించారు. గణపతి కుంటలో అక్రమ మట్టి దందాకు అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. కొంత కాలంనుంచి గణపతికుంటను కబ్జాచేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు అభివృద్ధికి పాటుపడాల్సిందిపోయి అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారని తెలిపారు. బిఆర్‌ఎస్ బిఫాం నుంచి గెలిచిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలో గణపతికుంటను సుందరీకరణ చేయాల్సిందిపోయి వార్డు కౌన్సిలర్ కుంటలోని మట్టిని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల అగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. కౌన్సిలర్ల అకృత్యాలను ఆధారాలతోసహా త్వరలో బయటపెడుతామన్నారు. కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీ భర్త అనంద్ సైతం బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని నోరు అదుపులోపెట్టుకోవాలని హెచ్చరించారు. అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ మనుచౌదరి విచారణ చేసి బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. గణపతికుంటను ఎట్టి పరిస్థితుల్లో కబ్జాకు గురి కాకుండా చూస్తామన్నారు.



మాట్లాడుతున్న శివరాజ్

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకేనా..!

### సిపిఎం నేత గుగులోతు శివరాజ్

**హుస్నాబాద్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులకా లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తుందా అని సిపిఎం పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోతు శివరాజ్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను రాజకీయాలకు అతీతంగా అర్హులకే అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నియోకవర్గ వ్యాప్తంగా 3500 మందికి ఇందిరమ్మ ఇళ్లు ప్రకటించగా అందులో సగానికిపైగా కాంగ్రెస్‌నాయకులు, వారు ఫైరవీలు చేసిన వారికే మంజూరు చేశారని ఆరోపించారు. ఈ లబ్దిదారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి పెట్టాలని అంతే కాకుండా రాజీవ్ యువ వికాసం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని వారికి ఎలాంటి ఆంక్షలు, ఫైరవీలు లేకుండా యూనిట్లను కేటాయించాలన్నారు . ఈ పథకంలో సైతం అర్హులను పక్కన పెట్టి కార్యకర్తలు, నాయకులకు నచ్చిన వారి పేర్లను మాత్రమే ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు . సంక్షే పథకాలను లబ్దిదారులకు అందించే విషయంలో స్పష్టత, గందరగోళం సృష్టిస్తూ యువతను మోసం చేయవద్దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు కాకుండా ఇష్టం వచ్చిన వారికి ఇస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. సమావేశంలో నాయకులు గుగులోతు రాజు నాయక్, భూక్య భాస్కర్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సారవంత భూములతో అధిక దిగుబడులు

### ఐఐఎంఆర్ శాస్త్రవేత్త సేవ నాయక్


కిషన్‌నాయక్‌తండాలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**సిర్గాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** పంటల అధిక దిగుబడులకు భూములు సారవంతమై ఉండాల్సి న అవసరం ఉందని ఐఐఎంఆర్ సంస్థ శాస్త్రవేత్త సేవనాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాలో వికసిత కృషి సంకల్పం అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించారు ఖరీఫ్ పంటల సాగులో రైతులు పాటించాల్సి న యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలపై వివరించారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత


హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తిలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరవుతానని తెలిపినట్లు బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

### -దేశబోయిని నర్సింలు


క్రీడాకారులతో కలిసి మాట్లాడుతున్న దేశబోయిని నర్సింలు

**గజ్వేల్ టౌన్, జూన్ 1 (ప్రభాతవార్త):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనంనుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువ జన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా యువజన మరియు క్రీడల సంక్షేమ శాఖ సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయుడు, ఫుట్‌బాల్ కోచ్ ఎర్రవాడ నగేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ స్టేడియం లో జరుగుతున్న ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని పట్టించుకోకుండా పట్టుదలతో ఆడితే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రస్తుత సమాజంలో బాలలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి స్వీయ రక్షణకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. బాలలు గొప్ప ఆశయం ఏర్పర్చుకొని సాధన దిశలో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు బానిసలై చిన్న చిన్న విషయాలకు కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. ఫుట్‌బాల్ వేసవి శిబిరంలో క్రీడాకారులు మంచి మెలకువలు నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ నగేష్, రాజు, భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల ఎల్లయ్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.42వేల చెక్కును ఆదివారం మాజీ ఎంపిటిసి కృష్ణయాదవ్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు సంతోష్ యాదవ్, మహేష్‌యాదవ్, పడిగ వెంకటేష్, బక్కల శరత్, వర్గంటి నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైరవీలతోనే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు


మాట్లాడుతున్న శంకర్‌బాబు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త** నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫైరవీలు చేసినవారికి మాత్రమే ఎంపికచేశారని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆరోపించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను వారికి మంజూరు పత్రాలు ఇచ్చేవరకు జాబితాను బయటకు ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దాదాపు 2వేల మంది దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 144 మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లుమంజూరైతే వాటాగా హుస్నాబాద్‌కు 437 ఇళ్లు రావాల్సి ఉందని అందులో ఇండ్లు మంజూరు కోసం లబ్దిదారులకు 400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల వరకు భూమి ఉండి అందులో నిర్మిస్తేనే బిల్లులు వస్తాయని లేకపోతే బిల్లులు ఇవ్వమని నిబందనలు పెట్టడం సబబుకాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి పొన్నం మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హుస్నాబాద్ ప్రజలకు మాటఇచ్చి ఇప్పుడు ఇచ్చిన 144 మంది లబ్దిదారులలో కేవలం 10 నుండి 20 మంది వరకే అర్హులకు ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పెట్టిన నిబందనల వల్ల ఉమ్మడి కుటుంబాలు, కుటుంబంలో ఐదుగురి కంటే ఎక్కువ మంది ఉన్న వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల విషయంలో మరోసారి ఆలోచించి లబ్ధిదారులకు నచ్చినట్లుగా ఇళ్లుకట్టుకునేలా నిబందనలు సడలించాలని డిమాండ్‌చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్దిదారుల జాబితాను సైతం విచారణ చేసి అనర్హులను తొలగించి అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, వెంకటేష్, రాంప్రసాద్, నాగార్జున్, నరేష్, రాజేందర్‌చారీ, నాగరాజు, యాదగిరి, అరుణ్, బాలయ్య, అశోక్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతిష్ట మహోత్సవంలో విగ్రహాలకు పూజలు చేస్తున్న హరీష్‌రావు

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మంత్రి

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు హాజరైన అతిథులకు శాలువాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మర్కుక్ మండల మాజీ ప్రజాప్రతినిధులు పాండుగౌడ్, యెంబరి మంగమ్మ రాంచంద్రం, కరుణాకర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ముదిరాజ్ సంఘం నాయకులు బాల్‌చంద్రం, సత్యం, స్వామి, మాజీ ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందచేస్తున్న విద్యుత్‌నగర్ కాలనీవాసులు

**రామచంద్రాపురం, జూన్ 1, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కాలనీవాసులు ఆధివారం కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్ రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ కాలనీలో వర్షపు నీటి కాలువల్లో డిసిల్టింగ్ పనులు చేయాలని, దోమల బెడదతో పడరానిపాట్లు పాడుతున్నామన్నారు. దోమల మందు పిచికారి చేయాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనెజి సమస్య తీవ్రంగా ఉందని, కొత్త పైప్‌లైన్ వేస్తే కాని సమస్యల పరిష్కారం కాదన్నారు. సమస్యలను విన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కాలనీలో డిసిల్టింగ్ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, అండర్ గ్రౌండ్ డ్రైనెజి పనుల కొరకు ప్రతిపాదనలు పంపుతామని, నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కారం అయ్యేల చొరవ తీసుకుంటామని కాలనీ వాసులకు కార్పొరేటర్ హామి చేశారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని విజన్ వృద్ధాశ్రమంలో ఆదివారం బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ అధ్వర్యంలో వృద్ధులకు బట్టలను పంప్తిణీ చేయడం జరిగింది. ఈమేరకు పాపగారి రమేవ్‌గౌడ్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన తండ్రి అయిన పాప గారి యాదాగౌడ్ చేతుల మీదుగా వృద్ధులకు బట్టలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాపగారి రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ తన మాతృమూర్తి జ్ఞాపకార్ధం ఏదో చేయాలన్నా తపనతో తనకు తోచినంత సహాయాన్ని వృద్ధులకు ఈసహాయాన్నిఅందించినట్లు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ మూడురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు తమ ఆప్తమిత్రుడు అకాల మరణం చెందినందున ఆ కుటుంబం వీధిన పడకుండా తమ వంతు సహా యంగా మృతుడు రాజ్‌కుమార్ స్నేహితులు ఆదివారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండె శివకుమార్, మల్లేశం గౌడ్, అంజయ్య, ఇతర మిత్రులందరూ కలసి మిత్రుడు రాజకుమార్ కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు.

## మైమరపించిన రాగాల రఘునాధాంజలి

**రవీంద్రభారతి, జూన్ 1 ప్రభాతవార్త :** విశ్వవిఖ్యాత హిందూస్తానీ శాస్త్రీయ సంగీత విద్వాంసుడు పండిట్ రఘునాథ్ తలేగౌకర్‌ను సంస్మరణలో ఆయన కుటుంబ సభ్యులు శాస్త్రీయ సంగీత రాగాల ఆలాపనతో ఘనంగా అంజలి ఘటించారు. మృధుల ఫౌండేషన్, రఘునాథ్ తలేగౌకర్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో రఘునాధాంజలి పేరిట నిర్వహించిన సంగీత కార్యక్రమం ఆహుతులను మైమరపించింది. ముఖ్యంగా డా. గిరీంద్ర తలేగౌకర్, ప్రతిభ తలేగౌకర్, డా. మేఘా తలేగౌకర్, శుభ్ర తలేగౌకర్‌ల శాస్త్రీయ సంగీత కచేరి వీనులవిందు చేసింది. జతిన్ నాగ్రాణి, మృదునిశేష్‌లు ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సి.ఎం.సాయికార్తిక్, టి.శ్రీహరిల తబలా జుగల్ బందీ సంగీతప్రియులను ఉర్రూతలూగించింది. పండిట్ రఘునాథ్‌కు నివాళులర్పించి ప్రముఖుల్లో బెనారస్ సురానా సంగీత విద్వాంజులు పండిట్ ఆశిష్ నారాయణ్ త్రిపాఠీ, కూచిపూడి నాట్యకళాకారిణి, ప్రముఖ వైద్యనిపుణురాలు డా. సంఘమిత్ర, తబలా విద్వాంసుడు టి.జైకిషన్ తదితరులున్నారు. చివరిగా కళాకారులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు అందజేశారు. మృదుల ఫౌండేషన్ రవినిశేష్ సభాసమన్వయం కావించారు.


శాస్త్రీయ సంగీత ప్రదర్శనల్లో ఒక దృశ్యం


వెల్టూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నిర్మలజగ్గారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆదివారం టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా సొంత ఇల్లు నిర్మించుకుందామన్న పేదల ఆశలను ఆ ప్రభుత్వం అడియాశాలు చేసిందని, నాటికలలను నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, డైరెక్టర్లు శివకుమార్, యూసుఫ్, శైలేందర్‌రెడ్డి,ఆత్మకూర్ శేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న మాజీ ఎంపిటిసి సభ్యులు ఒగ్గు శ్రీనివాస్, వెల్టూర్ గ్రామ నాయకులు ప్రభు, నవీన్, మల్లన్న, సామెల్, నర్సింలు, పంచాయితీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ ఏఈ రేష్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

### -కార్మిక సంఘం ఎన్నికల సభలో చుక్క రాములు



మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు చుక్క రాములు

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** మహీంద్రా అండ్ మహీంద్రా కార్మికులకు మెరుగైన వేతనం ఉప్పందం, సౌకర్యాలు సాధించిన ఘనత సిఐటియుదే అని, అందుకు ఎన్నికల్లె సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మహీంద్రా అండ్ మహీంద్రా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్కరాములు అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహేంద్రా కార్మాగారంలో ఈ నెల 5వ తారీఖున జరిగే పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐఎన్‌టియుసి నాయకులకు కనీసం కార్మికుల పట్ల అవగాహన లేదని ఎద్దేవ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియుకు ఎవరూ సాటిరారన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, కనకారెడ్డి, నారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కంగ్టి జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2007-08 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒక చోట చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, శివకుమార్, ఆంజనేయులు, సంగ్రామ్, అలీమ్, విజయ్‌కుమార్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల అందజేత

**చిన్నశంకరంపేట, జూన్ 1,ప్రభాతవార్త:** మండల పరిధి మాందాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముదాసు కుమార్తె వివాహానికి జాతీయ మానవహక్కుల మండల కమిటీ ఆదివారం నాడు పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామోదర్, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంగ్టి గ్రామానికి చెందిన రాజప్ప శెట్కార కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నగేష్‌కుమార్‌శెట్కార్‌తో పాటు నానగ్‌నాథ్, మాజీ సర్పంచ్ రాజప్ప, కంగ్టి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్‌రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింలు, సంతోష్‌రెడ్డి, మొగులప్ప, చంద్రశేఖర్‌రెడ్డి వెంట సొసైటీ డైరెక్టర్ కుపేందర్‌రెడ్డి, నాయకులు దావీద్, మెండే సంతోష్‌రెడ్డి, దయనంద్, బి రాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్‌కు నిజాంపూర్(కె) ఉపాధ్యాయులు ఎంపిక

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్దిలో వివిధ అభ్యాసనా పద్దతులు (బెస్ట్ ప్రాక్టీస్)లో మండల పరిధిలోని నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయురాలు సునీత ఎంపికైనట్లు మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి నూతన అభ్యాసన ప్రక్రియ ప్రదర్శనలకు సంబంధించి జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో 29 మంది ప్రదర్శనలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి నలుగురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని, నలుగురిలో ఇద్దరు నిజాంపూర్ పాఠశాల ఉపాధ్యాయులు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలతో పాటు మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ సదరు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

## 3 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తారీఖు నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.ఎస్తేర్ అనిత తెలిపారు. ఈ నెల 3న పుల్‌కుర్తి, కమలాపురం, 4న మైకోడ్, తిమ్మాపూర్, 5న రానాపూర్, షెలగిర, 6న దూదగొండ దావ్వూరు, 8న గేటలింగంపల్లి, ఎల్లోయి, 10న మనూర్, అతిమ్యాల, 11న మొగుదాంపూర్, తొర్నాల్, 12న బోరంచ, ఎన్జి హుక్రానా, 13న ఉసిర్కెపల్లి, మనూర్, 16న ఇస్లాంపూర్, బెల్లాపూర్, 17న ధన్వార్, బాదలగామ, 18న రాయిపల్లి, దోసపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ యం ఎస్తేర్ అనిత సూచించారు.

### సిర్గాపూర్ మండలంలో...

**సిర్గాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి భూ భారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సు గ్రామసభలో ఆధార్ కార్డు, కొత్త పట్టా పాస్‌పుస్తకం, పాత దస్తావేజులు, భూమికి సంబంధించిన రికార్డుల వివరాలు తెచ్చి దరఖాస్తులు చేసుకుంటే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ మండల రైతులకు సూచించారు.

### బెజ్జంకి మండలంలో...

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త :** మండలంలో ఈనెల 3 నుంచి 20వ తేదీవరకు భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రెండు గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.నప్రతి గ్రామంలో పాల్గొనే బృందంలో తహశీల్దార్, మరొక బృందంలో డిప్యూటీ తహశీల్దార్లు రైతుల దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. భూ యాజమానులు, రైతులు,తమ భూమి రికార్డుల నుంచి ఏవైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. జూన్ 3న తిమ్మాయిపల్లి, ముత్తన్నపేట, 4న గుగ్గిళ్ల,బెజ్జంకి క్రాసింగ్‌రోడ్డు, 5న గుందారం, నర్సింహుపల్లిలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6న పెరుకబండ,దాచారం 9న వీరాపూర్,రాంసాగర్, 10న వడ్లూరు, పోతారం, 11న బేగంపేట, చీలాపూర్, 12న తలారివానిపల్లి, చీలాపూర్‌పల్లి, 13న తోటపల్లి, బెజ్జంకి, 16న దేవక్కపల్లి, లక్ష్మీపూర్, 17న కల్లేపల్లి, 18న గూడెం,19న గాగిల్లాపూర్, 20న రేగులపల్లి గ్రామాలల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 4న మామిడి పండ్ల వేలం

**కంది, జూన్ 1, ప్రభాతవార్త:** కందిలోని జిల్లా కారాగారం ఆవరణలోని మామిడి చెట్ల మామిడి పండ్లను ఈ నెల 4న వేలం వేస్తున్నట్లు కారాగార కేంద్రం పర్యవేక్షణ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే బహిరంగ వేలం పాటలో పాల్గొనే వారు చెట్ల సంరక్షణలో అనుభవం కలిగి ఉండాల్సి ఉంటుందని, ఏదైనా రైతు గుర్తింపు కార్డు ఉండాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు ప్రతులతో వేలానికి ఒక గంట ముందు రూపాయలు 5 వేలు తీసుకుని ధరఖాస్తుతో హాజరుకావాలన్నారు. వేలం పాటలో దక్కించుకున్న రైతు మిగతా సొమ్మును చెల్లించి పంటను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వేలం పాటను దక్కించుకుని మిగతా సొమ్ము చెల్లించకుంటే ధరవాత్తు సొమ్ము తిరిగి చెల్లించడం జరగదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9494632158/9494632159లను సంప్రదించాలని సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయం అదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో పాటు విద్యసంస్థల వేసవి సెలవు దినాలు ముగియడంతో పిల్లలతో పాటు తల్లిదండ్రులు ఆలయానికి ఉదయం నుండి పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ వి.రంగారావు, ప్రధాన అర్చకులు శివప్ప శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పుచప్పుళ్లతో ఆలయం చుట్టూ ఊరేగించి అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈఓ సిబ్బందితో తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వేంకటరెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

**హుస్నాబాద్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి బస్టాండ్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుని సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసి నిజాయతీ చాటుకున్నారు ఆర్టీసీ సిబ్బంది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం హుస్నాబాద్ డిపో బస్‌లో కోహెడ మండలంలోని సముద్రాల గ్రామం నుండి హుస్నాబాద్ వరకు ప్రయాణం చేసిన చెంచు లక్ష్మన్ అనే యువకుడు తన సెల్‌ఫోన్‌ను బస్టాండ్‌లో పోగొట్టుకున్నాడు. అయితే సెల్‌ఫోన్‌ను గమనించిన కండక్టర్ కె తిరుపతి సెల్‌ఫోన్ తీసుకుని బస్టాండ్ కంట్రోలర్, సెక్యూరిటీ వారితో కలసి స్వాదీనం చేసుకుని ప్రయాణికున్ని పిలిపించుకుని తిరిగి వారికి సెల్‌ఫోన్‌ను అందజేసి నిజాయతీ చాటుకున్నారు. విషయం తెలుసుకున్న ప్రయాణికులతో పాటు డిపో మేనేజరు వెంకన్న తమ సిబ్బందిని అభినందించారు.

## రైతులకు వ్యవసాయంపై శాస్త్రవేత్తల అవగాహన

**కంగ్టి, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగూర్ (కె), నాగూర్ (బి) గ్రామాల్లో ఆదివారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వ్యవసాయంలో పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ డి సేవనాయక్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించి ఉపయోగాలపై వివరించారు. చిరుధాన్యాలలో ఉండే పోషకాల గురించి అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యవసాయ పథకాలపై వివరించారు. జొన్న పంట సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి హరీష్‌పవార్ మాట్లాడుతూ వ్యవసాయ ఇన్‌పుట్‌ల కొనుగోలు చేసే సమయంలో రైతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వివరిస్తూ కొనుగోలు చేసిన సరుకుల రశీధులను పంటలు చేతికి వచ్చే వరకు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. లైసెన్స్ కలిగిన డీలర్లవద్దే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. చీడపీడల నివారణ, తెగుళ్ల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వినియోగించాల్సి న మందులపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, కెవికె ఫాం మేనేజర్ శ్రీకాంత్, లక్ష్మన్, ఎస్ఎస్ఎం 2, వాటర్ షెడ్ సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు



ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

## స్థానిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**పేట్‌బషీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వైష్ణవి ఎంక్లేవ్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌ను ఆదివారం కలుసుకొని స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను వివరించారు. రోడ్డు, పార్కు అభివృద్ధి, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. జాతీయ రహదారి రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి వివిధ కాలానికి వచ్చే రోడ్డు విషయంపై చర్చించారు. సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టాల్సి ఉండగా హెచ్ఎండిఏ అధికారులు అడ్డుకుంటున్న విషయంపై ఆరా తీశారు. త్వరలో ఆ రోడ్డుకు మోక్షం కలిగేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపి ఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, ఆర్గనైజర్ శివకుమార్ పాండే, కమిటీ సభ్యులు సత్య, సందీప్ రెడ్డి, కాలనీవాసులు భాస్కర్, కిరణ్ పాల్గొన్నారు.

## కార్మిక నేత చింతల నాగరాజుకు సన్మానం



నాగరాజును సన్మానిస్తున్న కార్మికులు

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త :** సాయినార్ పరిశ్రమలో నూతన వేతన ఒప్పందం సాధించడం కార్మికుల విజయమని చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో సాయినార్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఆరవ అగ్రిమెంటు జరిగింది. మూడు సంవత్సరాలకు గాను 16 వేల రూపాయలు అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ లేబరేటరీ కంపెనీ కార్మికులు యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజుని తన నివాసంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సాయినార్ కంపెనీలో ఆరు అగ్రిమెంట్లు చేసే వరకు అధ్యక్షులుగా కొనసాగించినందుకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జీడిమెట్ల పారిశ్రామకవాడలో ఏ కంపెనీలో చేయనంత బ్రహ్మాండమైన అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కార్మికులందరూ కలిసికట్టుగా ముందుకెళ్లడం వల్ల ఇంకా మరెన్నో మంచి అగ్రిమెంట్లు చేస్తానని కార్మికు లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాయినర్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రజావసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరా కాలనీలో రూ. 21.50 వేలతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కాలనీ వాసులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, సర్వేశ్‌యాదవ్, రాజేందర్, దేవ కాలనీవాసులు యాదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

## అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలు



బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త :** పుణ్యశ్లోక, లోకమాత రాణి, అహల్యాబాయి హోల్కర్ జయంతిని పురస్కరించుకుని, బాలానగర్ డివిజన్ లో వేడుకగా ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా బిజెపి కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అహల్యాబాయి హోల్కర్ మంచి పాలనకు, సమాజ సేవకు, ధార్మికతకు ప్రతీక అని, నేటి యువత ఆమె జీవితంనుంచి ఎంతో నేర్చుకోవాలని అన్నారు. దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని అన్నారు. ఈ వేడుకలు అహల్యాబాయి హోల్కర్ మహోన్నత సేవలను స్మరించుకోవడమే కాకుండా, సమాజంలో సదాచారాన్ని ప్రోత్సహించే దిశగా కీలకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు, పలువురు విద్యార్థులు, యువత, స్థానిక నాయకులు సామాజి, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్రీడలకు అధిక ప్రాధాన్యత : బండి రమేష్

**కెపిహెచ్‌బి, కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ పోటీలు ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో బాకీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరకంగా మానసికంగా ఎంతో ధైర్యాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పరెడ్డి, వైస్‌చైర్మన్ ప్రకాష్‌ముదిరాజ్, రమణ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభింన బండి రమేష్

# జూలై 11 నుంచి ప్రారంభం మహంకాళీ దేవాలయం బోనాలు

**చార్మినార్, జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంతంలోనే అత్యంత వైభవంగా, ప్రతిష్టాత్మకంగా జరుపుకునే హైదరాబాద్ పాతబస్తీ లాల్‌దర్వాజ శ్రీ మహంకాళీ ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు జూలై 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీమహంకాళీ దేవాలయం కమిటీ చైర్మన్ బి.మారుతియాదవ్ తెలిపారు. లాల్‌దర్వాజలో ఆదివారం దేవాలయం కమిటి ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీమహంకాళీ దేవాలయంలో వైభవంగా నిర్వహించనున్నామని, బోనాల జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయనున్నామని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం 117వ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటానికి దేవాలయం కమిటి అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలిపారు. జూలై 20వ తేదీ ఆదివారం అమ్మ వారికి బోనాలు సమర్పణ, 21వ తేదీన సోమవారం పోత రాజు స్వాగతం, రంగం, అమ్మవారి ఊరేగింపుతో ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో జూన్ నెల 30, జూలై 1,2 తేదీలలో దేవాలయం కమిటి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించచన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో దేవాలయం కమిటీ కన్వీనర్ జి.అరవింద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పోసాని సతీష్ ముదిరాజ్, కోశా ధికారి ఎ.చంద్ర కుమార్, కల్చరల్ కార్యదర్శి ఎ. వినోద్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి ఎస్.షా నారాయణ, మాజీ అధ్యక్షులు కె.వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహంకాళీ దేవాలయం కమిటి ప్రతినిధులు

**దేశ రాజధానిలో లాల్‌దర్వాజ బోనాలు**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గత పది సంవత్సరాలు నుంచి బోనాలు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం 11వ బోనాల ఉత్సవాలను లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీమహంకాళీ దేవాలయం కమిటి ఆధ్వర్యంలో జూన్ 30, జూలై నెల 1,2, తేదీలలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీ మహంకాళీ దేవాలయం కమిటి చైర్మన్ మారుతి యాదవ్ తెలిపారు. జూన్ నెల 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేయనున్న ఫోటో ప్రదర్శనలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని, జూలై 1 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఇండియా గేట్ నుంచి అమ్మ వారి ఘటాన్ని ఊరేగింపు తీసుకుని వచ్చి తెలంగాణ భవన్‌లో ప్రతిష్టాపన చేయనున్నామని, జూలై రెండవ తేదీన ఉదయం 11 గంటలకు పోతరాజు స్వాగతం, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు జరుగుతాయని మారుతియాదవ్ వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున అమ్మ వారికి బంగారు బోనం, పట్టువస్త్రాలు సమర్పించనున్నారని సాయంత్రం 6 గంటలకు బోనాల జాతర ఉత్సవాల ముగింపు జరుగుతుందని చెప్పారు.



అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయం కొత్త కార్యవర్గం

## అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయం నూతన కమిటీ

**చార్మినార్, జూన్ 1 ప్రభాతవార్త :** పాతబస్తీ హరిబౌలిలో ఉన్న చారిత్రక శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయ కమిటి సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా దేవరశెట్టి ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఆలయ ప్యాట్రాన్‌గా జి.నిరంజన్, సలహాదారులుగా జి.రాజారత్నం, డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్, రామ్‌దేవ్ అగర్వాల్, అధ్యక్షులుగా దేవరకొండ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా జగన్‌మోహన్ కపూర్, ఎం.కృష్ణ, ఎం.వినోద్, సంయుక్త కార్యదర్శులుగా చేతన్‌కుమార్ సూరి, ఎం.విజయ్‌కుమార్, జోగేందర్ సింగ్, జి.శ్రీనివాస్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్.పి.క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులుగా జి.రాజు, ఎ.గోపాల్, బసవ రాజు. జి.కన్నయ్యలాల్, జి.దినేష్, లోకేష్ సుగంధి, రామ్ సింగ్ ఠాకూర్, ఎం.ముకేష్ యాదవ్, టి.రమేష్ బాబును సమావేశంలో ఎన్నుకున్నామని ఆలయ కమిటి నూతన అధ్యక్షులు దేవర శెట్టి ప్రభాకర్ తెలిపారు.

## ఘనంగా భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామివారి కళ్యాణం

### హజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ప్రజాప్రతినిధులు

**శేరిలింగంపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో శోభిల్లాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలోని నల్లగండ్లలో కొలువుదీరిన భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్ దంపతుల చేతులమీదుగా స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహ్మద్ షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రబృతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో ముందుకు నడిచేందుకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. అనంతరం స్వామివారి కళ్యాణ విశిష్టతను తెలియజేస్తూ ఒగ్గుకథలు, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, బొంతు శ్రీదేవి, పుష్పనగేశ్‌యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జెరిపేటి జైపాల్, మెట్టు సాయికుమార్, టీజీఐపీసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, మాజీ మేయరు బొంతు రామ్మోహన్, ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి ప్రజలు, నాయకులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామివారిని దర్శించుకున్న టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు



మాట్లాడుతున్న పిల్లి సుధాకర్

## విద్యార్థి మృతిపై ప్రభుత్వం విచారణ జరిపించాలి

### జాతీయ మాలమహానాడు

**సైఫాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్న దళిత విద్యార్థి, మరో విద్యార్థి మృతికి కారణమైన కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ మాల మహానాడు విజ్ఞప్తి చేసింది. కళాశాల యాజమాన్యం యుజిసి నిబంధనలు ఏమాత్రం పాటించకుండా, విద్యార్థులకు భద్రతా చర్యలు చేపట్టకుండా విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక పోలీసులు, కళాశాల యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు నాయకులు, ఆ విద్యార్థి తల్లిదండ్రులు కోరారు. లేనిపక్షంలో అన్ని ప్రజా, కుల సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మృతి చెందిన దళిత విద్యార్థి బోడ్డు శ్యాంచరణ్ తల్లిదండ్రులు భానుప్రతాప్, రజనీలు మాట్లాడుతూ శ్యామ్‌చరణ్ విజ్ఞాన్ యూనివర్సిటీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారని, కాగా పరీక్ష రాయడానికి కళాశాలకు చెందిన బస్‌లో వెళ్ళి సాయంత్రం మృతదేహంగా అంబులెన్స్‌లో వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్యామ్ చరణ్ మృతికిగల కారణాలు చెప్పాలని ఆనేక సార్లు కళాశాల యాజమాన్ని, స్థానిక పోలీసులను అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేసి విద్యార్థి కుటుంబంపై అవమానరీతిలో వ్యాఖ్యలు చేసి, నిర్లక్ష ంగా వ్యవహరించారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోధిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమారుడికి ఈత రాదని, కాని సమీపంలోని క్యారీలో ఈతకు వెళ్లి మృతి చెందారని కళాశాల యాజమాన్యం తెలుపుతున్నదని, దీనిపై ఆనేక అనుమానాలు ఉన్నాయని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని దళిత విద్యార్థి మృతికిగల కారణాలపై విచారణ జరిపి కళాశాల యాజమాన్యంపైన, స్థానిక పోలీసులపైన తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తామని, అలాగే మానవ హక్కుల కమిషన్‌కు, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు భైరీ రమేష్, చిప్పల నరి ంగ్‌రావు, అల్లిబిల్లి మహేందర్, పరుసురాం, చింతల మహేశ్వరి, ఇందిరాప్రియదర్శిని, బోడ్డు విజయబాబు, రవికాంత్ పాల్గొన్నారు.

## సబ్జీమండి గోల్కొండ బోనాల ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

**మెహదీపట్నం, జూన్ 1, ప్రభాత వార్త :** సబ్జీ మండి గోల్కొండ బోనాల ఉత్సవాల కమిటీ అధ్యక్షునిగా కట్ట శ్రీనివాస్ ఎన్నికైనారు. కార్వాన్ సబ్జి మండి లోని గంగపుత్ర సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో గంగపుత్ర సంఘం సభ్యులు కట్టర్ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన సబ్జి మండి గోల్కొండ బోనాల ఉత్సవాల కమిటీ అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడు మాదిరిగానే సబ్జి మండి నుండి గోల్కొండ కు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలను భక్తిశ్రద్ధలతో తీసుకెళ్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన గంగపుత్రం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. 1వ వార్డు సంజీవయ్య నగర్ కాలనీలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం కళ్యాణ మహోత ్సవ వేడుకల్లో ఆ యన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శ్రీను, అరుణ, దుర్గయ్య, వరప్రసాద్, రవి, కిరణ్, పవన్, సాయి తేజ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : పెద్దాల

కంటోన్మెంట్, జూన్ 1 ప్రభాతవార్త: సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నరి ్సంహ్మా తెలిపారు. 5వ వార్డు మహాత్మ గాంధీ నగర్‌కు చెందిన హన్మంత్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన రూ.42 వేల చెక్కును ఆదివారం పెద్దాల చేతుల మీదుగా లబ్ధిదారుడు హన్మంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మదన్, దశరత్ పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సింధూర్ లక్ష్యం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సింధూర్ లక్ష ్య మని బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంక టేశ్వర్లు అన్నారు. ఆదివారం స్వామి వివేకనంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయం, త్రివిధ దళాలకు వందనం అంటు ఆల్విన్ కాలనీ డివిజన్ సాయినగర్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లంగటి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కుమార్‌యాదవ్, శ్రీనాథ్ అధ్యక్షతన తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహిం చారు. ఈ తిరంగా ర్యాలీకి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ విజయం, చరిత్ర లో మర్చిపోలేనటువంటిదినమని పాకిస్తాన్ భారత్ పై ఎన్ని కుట్రలు చేసినా భారత్‌ను ఎదుర్కొనే శక్తి పాకిస్తాన్‌కు లేదన్నారు. ఉగ్రవాదుల స్థావరాలపైనే టార్గెట్ చేసి ఉగ్రవాదుల స్థావరాలను ఎయిర్ బేస్లను కూల్చి ఉగ్రవాదుల గుండెల్లో వణుకు పుట్టేలా మన సైనికులు పని చేశారని అన్నారు.




తిరంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి నేతలు

పాకిస్తాన్ పౌరులమీద కాకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాల మీదనే దాడులు చేసి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని సంకేతం అందించిన గొప్ప దేశం మనదని గొప్ప సందేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్ స్పెక్టర్ నర్సింహా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, డాక్టర్ కొరడాల నరేష్, నాయకులు రామరాజు, దుర్గ ప్రసాద్, ఎత్తరి రమేష్ వివిధ కాలనీల కమిటీ సభ్యులు, యువత

## వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం : కార్పొరేటర్

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త :** నేటి సమాజానికి దాతల సహకారం ఎంతో అవసరమని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. ఆదివారం రావి నారాయణరెడ్డినగర్ ఈస్ట్, వరసిద్ధి వినాయక దేవాలయం కమ్యూనిటీ హాల్ జీడిమెట్ల లైఫ్ స్పాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాంప్ టీం విజయ్‌కుమార్, డాక్టర్ ఆక్వా తరణ్ణుం, నర్సింగ్ తహీరా, లక్ష్మి, సాహితలు పాల్గొని మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని, శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మర్చందర్ నవాబ్, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ, కమిటీ అధ్యక్షులు కె.భాస్కర్, జనరల్ సెక్రెటరీ హనుమంతు, నాయక్, ప్రభాస్, కుమార్, చిన్న, మురళి, విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి, జోగారావు, రమేష్ బాబు, నసీం, కోటేశ్వరరావు, టెంపుల్ శ్రీనివాస్, శిల్పి భాస్కర్, రాములు, దళిరాజు రాంబాబు, సుబ్బారావు, శ్రీనివాస్, శ్రీలత, శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా ఐ క్యాంప్‌కు విశేష స్పందన : సిఐ

**నిజాంపేట్, జూన్ 1, ప్రభాతవార్త :** లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఐ క్యాంప్‌కు విశేష స్పందన లభించిందని బాచుపల్లి సీఐ ఉపేందర్‌యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట బండారి లేఔట్‌లోని రాజధాని స్కూల్‌లో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళ్లను వైద్యులచే పరీక్షి ంచుకోవడం ద్వారా కంటి సమస్యలను ఆదిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. బిక్షపతియాదవ్, దాసి నాగరాజు మాట్లాడుతూ వైద్యశిబిరానికి సహకరించిన ఎల్వీప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, రాజధాని స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.రు. వైద్య శిబిరంలో 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజు, ఎల్‌జిఎఫ్ కో ఫౌండర్ కోమల బిక్షపతియాదవ్, ఎల్‌జిఎఫ్, కెడబ్ల్యూఎస్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పొగాకు రహిత దినోత్సవం

**నిజాంపేట్, జూన్ 1, ప్రభాతవార్త :** మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మద్దతుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ప్రధాన క్యాంపస్‌తో పాటు శ్రీరంగవరంలోని గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం, కుతుబుల్లాపూర్‌లోని అర్బన్ హెల్త్ శిక్షణా కేంద్రంలో పొగాకుపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. పొగాకు వాడకంతో ముడిపడి ఉన్న తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాల గురించి విద్యార్థులు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ సూపరింటెండెంట్, మమతా మెడికల్ కాలేజీ డీన్, మమతా డెంటల్ కాలేజీ డీన్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్‌లు హాజరయ్యారు.

## గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

### ఎమ్మెల్యే వివేకానంద

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త :** బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ కట్ట దిగువన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కోఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్‌రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్,ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేష్, సోమశేఖర్‌గౌడ్, ప్రభులింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కులబాంధవులు పాల్గొన్నారు.

## మానవహక్కుల సాధన కోసం పోరాడతా : నాగభూషణ్‌రెడ్డి

**కంటోన్మెంట్, జూన్ 1 ప్రభాతవార్త:** మానహక్కుల సాధన కోసం పోరాడాలని వరల్డ్ చైర్మన్ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కమిషన్ ప్రతినిధిగా కంటోన్మెంట్ 4వ వార్డు ప్రాంతానికి చెందిన నాగభూషన్‌రెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చైర్మన్ గీతారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్ అబ్జర్వేషన్ డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటు

**యూసుఫ్‌గూడ, జూన్ 1, ప్రభాతవార్త :** రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ వినాయనగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అబ్జర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బస్తీలో అధ్యక్షుని పదవీకాలం అయిపోయినప్పటికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో అభివృద్ధి ఆగిపోయిందని తిరిగి బస్తీ అభివృద్ధి కోసం ప్రత్యేక అబ్జర్వేషన్ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసుకోవటం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ద్వారా బస్తీని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు స్థానికులు పూర్తి సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అడ్వాజర్లుగా వీరస్వామి, ప్రేమ్ సాగర్, అమృతరావు, పద్మారావు, అధ్యక్షులుగా మాణిక్యరావు, ఉపాధ్యక్షులుగా కేశవులు, శ్రీను, సయ్యద్ అలి, ప్రధాన కార్యదర్శులుగా ఎం డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సురేష్, కోశాధికారిగా డేవిడ్, జాయింట్ సెక్రటరీగా లింగరాజు, అమృత్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా టాకూర్ అంకిత్‌సింగ్

**యూసుఫ్‌గూడ, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో 464 ఓట్లు ఉండగా 437 ఓట్లు పోలయ్యాయి. 4 ఓట్లు చెల్లలేదు. అధ్యక్షుని పోటీలో సూర్యచంద్ర సూర్యుడి గుర్తుతో పోటీ చేయగా 205 ఓట్లు పోలయ్యాయి. మరో టాకూర్ అంకిత్‌సింగ్ ట్యాప్ గుర్తుతో పోటీ చేయగా 228 ఓట్లు పోలయ్యాయి. 23 ఓట్ల మెజారిటీతో టాకూర్ అంకిత్‌సింగ్ తులసీనగర్ సంక్షేమసంఘం అధ్యక్షుడిగా గెలుపొందాడు. తనపై నమ్మకంతో బస్తీవాసులు ఓట్లువేసి గెలిపించినందుకు తాను వాళ్లకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ బస్తీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలకు అధికారులుగా ఏ.సురేందర్, జీవీ ప్రసాద్‌రావులు వ్యవహరించారు.

## ఘనంగా అంతర్జాతీయ పాలదినోత్సవ వేడుకలు

**తార్నాక, జూన్ 1 ప్రభాతవార్త :** నైపుణ్యతతో పనిచేస్తూ పాడి రైతుల శ్రేయస్సు, వినియోగదారుల ఆరోగ్యం కోసం పాడి పరిశ్రమలోని ఉద్యోగులు విజయ తెలంగాణను మరింత బలోపేతం చేయాలని విజయ తెలంగాణ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. 25వ అంతర్జాతీయ పాలదినోత్సవ వేడుకలను ఆదివారం లాలాపేట్ విజయ డెయిరీలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత, సంస్థ ఎండి చంద్రశేఖరరెడ్డితో కలిసి అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సెల్ఫీ స్టాండ్ ప్రారంభించారు. అనంతరం సమాఖ్య ద్వారా తయారైన డీటీఎం పెరుగు, శుభోదయం, చిన్న నెయ్యి ప్యాకెట్లును మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఎల్.బి.నగర్ లోని అనాధ విద్యార్థి గృహంలోని పిల్లలకు విజయ పాల ఉత్పత్తులు ఉచితంగా అందజేశారు. అనంతరం సమాఖ్య ఎండి మాట్లాడుతు విద్యార్థి గృహంలోని పిల్లలు మరింతగా క్రమశిక్షణతో ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ అమిత్‌రెడ్డి విద్యార్థి గృహ నిర్వాహకులు మార్గం రాజేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జీఎంలు మల్లయ్య, కవిత మల్లికార్జున్, మధుసూదన్, ఇండియన్ డైయిరీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్‌పై నుంచి దూకి యువకుడు ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** పెయింటర్‌గా పని చేస్తున్న ఓ యువకుడు కుటుంబ కలహాల కారణంగా బొటానికల్ గార్డెన్ సమీపంలోని ఫ్లైఓవర్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన గొట్టివాడ చిన్నా (35) సోదరి నివాసంలో ఉంటూ పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సమస్యలతో ఆదివారం రాత్రి ఫ్లైఓవర్‌పై నుంచి దూకాడు. తీవ్రగాయాల పాలవడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి వచ్చి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## బిజెపి,బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



బిజెపి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్‌రూరల్,జూన్1, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ ప్రతాప సింగారంలో స్థానికులకు పది శాతం డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని ఇచ్చినహామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రతాప సింగారం గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దాదాపు రెండువేల డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారు. గతంలో స్థానికులకు పదిశాతం ఇండ్లను కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రతాప సింగారంతో పాటు పలు గ్రామాలకు చెందిన బాధితులు బీజేపీ మండల అధ్యక్షుడు బస్వరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రతాప సింగారం నుండి డబుల్ బెడ్రూం ఇళ్ళ వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపిపి వై. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్రూంఇళ్లనుకేటాయించేవిషయంలో అధికారులుఎవరిని సంప్రదించకుండా ఏకపక్షంగా అధికారపార్టీకి వత్తాసు పలుకుతూ లబ్దిదారుల జబితాను వెల్లడించడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. స్థానికులకు పదిశాతం ఇండ్లను కేటాయించే విషయంలో అర్హులైన వారికి ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారులు అధికార పార్టీ నేతలకు అనుగుణంగా వ్యవహరిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామనిఅన్నారు.ప్రతాప సింగారం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వి.శివకుమార్,బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## బైక్,ట్రాక్టర్ ఢీ యువకుడు మృతి

**ఆమనగల్లు,జూన్1, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు దగ్గర మూర్తూజపల్లిగేట్ నిర్లక్ష్యంతో ట్రాక్టర్ నడుపుతూ బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు.అదేబైక్‌పైఉన్నమరోయువకుడు తీవ్ర గాయాలకుగురై ఆసుపత్రి పాలైనవిషాద ఘటన ఒకటి చోటు చేసుకుంది. ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం రాయకుంట కృష్ణయ్య, తన బంధువు రొట్టే శేఖర్‌లు టిఎస 07జిజె2316 స్లపండర్‌ప్లస్ బైక్‌పై ఆదివారం హైదరాబాద్ నుండి స్వగ్రామం పెద్దకొత్తపల్లి గ్రామానికి వస్తున్నారు. ఇదే క్రమంలో పట్టణ సమీపంలోని ముర్తూజపల్లి గేటు వద్ద ఏపి22వై2848 ట్రాక్టర్ జాతీయరహదారి నుండి ముర్తూజపల్లికి అతివేగంగా మలుపుతుండగా అదేసమయంలో వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ వెనుక ట్రాలీ రాయకుంట కృష్ణయ్య దేహంపై వెళ్ళడంతో ఆయన అక్కడికక్కడే కన్నుమూసాడని ఎస్సై తెలిపారు. బైక్‌పై ఉన్న శేఖర్ గాయాలపాలయ్యాడని వివరించారు. ఈమేరకు ట్రాక్టర్ డ్రైవర్ సంపంగి బాలకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

**-టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



-రూ.6.66లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ సహాయం

**ఆమనగల్లు, జూన్1, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రాష్ట్రసర్కారు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడమే కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యంకొరకువిరివిగాఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం మంజూరైంది. ఆమనగల్లు, వెల్దండ,కల్వకుర్తి, కడ్తాల, మాడ్గుల మండలాలకు చెందిన 22మందికి ప్రభుత్వం రూ. 6.66లక్షలు మంజూరు చేసింది. ఆదివారం జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో తెలంగాణ టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు మంజూరైన చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. విద్య, ఉద్యోగ, ఆరోగ్య పరిరక్షణకు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యంఅందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కొనియాడారు. పంతునాయక్, నరేందర్‌గౌడ్,వెంకట్‌నాయక్, శ్రీనునాయక్, కొండల్‌యాదవ్, రమేశ్‌నాయక్, లక్ష్మణ్, తరుణ్‌స్వామి, కృష్ణయాదవ్ ఉన్నారు.

## అంబేద్కర్ ఆలోచనతోనే చిన్న రాష్ట్రాల అభివృద్ధి



**ఘట్‌కేసర్,జూన్1,ప్రభాతవార్త:**ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 216వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఎదులాబాద్ మాజీ వార్డుసభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వంతో కూడిన రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు ఇచ్చిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు కె.నరి ్సంగ్‌రావు, బండారు రాందాసు, నాగరాజు, గంగారా ం, అంజనేయులు, శ్రీరామ్, గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, నిఖిల్, విష్ణు, అఖిల్, వివేక్, యాకేష్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**,చేగూరులో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నందిగామ జూన్1 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాని ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రీడాకారులకు సూచించారు. ఆదివారం నందిగామ మండలం చేగూరులో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం చేగూరు ప్రీమియర్ లీగ్ 11 క్రికెట్ జట్ల కెప్టెన్లు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారనీ అన్నారు. ఉమ్మడి మండలాల్లో స్టేడియం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. .ఆటలు మానసిక ఆనందంతో పాటు దేహదారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి దోహదపడుతుందన్నారు.వేసవి సెలవుల్లో యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ను అభినందించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ గెలవడం అదృష్టమన్నారు. టోర్నమెంట్ నిర్వహణ కోసం రూ.3.50 లక్షలు ఖర్చు చేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే జూనియర్ చేగూరు ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, జటావత్ రాజు నాయక్, పసల బుచ్చయ్య, జట్ట శ్రీశైలం , బుయ్యని వీరేందర్ గౌడ్, సాములయ్య, ధరూర్ సతీష్, గుండాల వేణు, మంకాల శ్రీశైలం, వడ్డే శ్రీను, జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



చేగూరులో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే

## చదువుతోపాటు క్రమశిక్షణ అలవార్చుకోవాలి



విద్యార్థులతో సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు

**ధారూరు, జూన్1, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవార్చుకోవాలని శ్రీ సత్య సాయి సేవ సంస్థ సమన్వయకర్త హరినాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో సత్యసాయి గ్రామీణ సర్వజనిక కేంద్రంలో 34 రోజులుగా నడుస్తున్న బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు యోగ, మెడిటేషన్ ,సంగీతం, తెలుగు చదవడం, రాయడం, గణితం బేసిక్స్, మొదలైన విద్యార్థులు నేర్చుకోవడం సంతోషకరమైన వీటితో పాటు క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగొచ్చని చెప్పారు. పిల్లల ు తప్పకుండా బాలవికాస్ తరగతుల కు పంపాలని తల్లిదండ్రుల ు సూచించారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్నటువంటి అంశాల ు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి తాండూర్ కన్వీనర్ వీరేశం, కెరెల్లి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, యాలాల కన్వీనర్ వీరేశం, కెరెల్లి ప్రధాన కార్యదర్శి ఎం ప్రేమ్ కుమార్, అనంతరెడ్డి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు సిద్దయ్య, శ్రీనివాస్,మల్లేశం,శ్రీకాంత్,వంశీధర్ రెడ్డి, సేవా సభ్యులు సాయి ,రాజేందర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,నరేష్,సంజీవరెడ్డి, మనోహర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రానికి అపూర్వ ఆధారణ

**కడ్తాల్, జూన్1, ప్రభాత వార్త :** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఫిబ్రవరి 12న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ డి కోటేశ్వరరావు ప్రారంభించిన అంబలి కేంద్రానికి అపూర్వ ఆదరణ అనుహ్య స్పందన లభించిందని ప్రోగ్రాం చైర్మన్ జి చెన్నకిషన్ రెడ్డి అన్నారు. అంబలి కేంద్రం ఫిబ్రవరి 12 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ అంబలి కేంద్రానికి రాజకీయ నాయకుల నుంచి అధికారుల నుంచి మంచి ఆదరణ లభించిందని ఆయన తెలిపారు. ప్రతిరోజు 400 మందికి అంబలి అందజేసినట్లు 120 రోజులుగా నిర్విరాణంగా కొనసాగుతుందని పిఆర్ఓ పాషా, ప్రోగ్రాం చైర్మన్ జి చెన్న కిషన్ రెడ్డి తెలిపారు. రాగి జావా అంబలి త్రాగడం వలన విటమిన్ సి లభిస్తుందని ఆయన తెలిపారు. బస్టాండ్ ప్రయాణికులకు గాని బాటసారిలకు గాని రహదారులపై చిరు వ్యాపారులు చేసుకునే వారికి అంబలి కేంద్రం ఎంతో సహకరిస్తుందనిఆయన తెలిపారు. ఈ అంబలి కేంద్రానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ మరియు కడ్తాల్ పట్టణ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1 :** విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆగుల నరసింహ్మా అలియాస్ బక్కని చిన్న నరసింహ్మాకు చెందిన పాడి ఆవు ఆదివారం గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడ్డట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ చుట్టూ భద్రతా వలయం లేకపోవడంతో ప్రమాదం సంభవించిందని, చనిపోయిన ఆవు విలువ సుమారు 60వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం రైతును ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కూలిన ఎక్సైజ్ కార్యాలయం పైకప్పు

**కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు.. ఉస్మానియాకు తరలింపు**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1 :** కాలం చెల్లిన ఎక్సైజ్ ప్రభుత్వ కార్యాలయ భవనం పైకప్పు కొంతభాగం అకస్మాత్తుగా కూలడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్‌కు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఫరూఖ్‌నగర్‌లోని ఎక్సైజ్ కార్యాలయం భవనం పైకప్పు కొంతభాగం కూలడంతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌కు తీవ్ర రక్తగాయాలయ్యాయి. వెంటనే మిగతా సిబ్బంది గాయపడిన విజయ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమిస్తుండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎప్పుడో కాలం చెల్లిన ఎక్సైజ్ శాఖ భవనం పైకప్పు కూలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బకాలం చెల్లిన భవనంకాబట్టి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఖంగుతున్నారు. గాయడపడ్డ ఎక్సైజ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, గుర్రం కేశవులు, గూడూరు భాస్కర్ రెడ్డి, మంగ్లీ రాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చేగురు వెంకటేష్, బీచ్య నాయక్, జగన్ ,ఫరీద్, ఖాదర్, రవీందర్ నాయక్, చంద్రు నాయక్, పర్వత్ రెడ్డి, మోతిలాల్, దోకూరు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,నాజర్, బద్ది వెంకటేష్, మైసయ్య, పాల్గొన్నారు

## భగవద్గీత శ్లోకాల ఆలాపనలో బంగారు పతకం



పురస్కారాన్ని అందుకుంటున్న ప్యారసాని రాములు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1 :** భగవద్గీతలో 18అధ్యాయాలు, 700 శ్లోకాలను ఆలపించి బంగారు పతకాన్ని సాధించారు షాద్‌నగర్ ప్టనానికి చెందిన ప్యారసాని రాములు. లర్న్ గీత అనే ఆన్‌లైన్ ప్రోగ్రాంలో చేరి భగవద్గీతలోని ఈ అధ్యాయాలను కంఠస్తం చేసిన ఆయన విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన గీతా మైత్రి మిలన్ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జరిగిన ఈ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచారు. షాద్‌నగర్ పట్టణం నుండి ప్రాతినిథ్యం వహించి విజేతగా నిలిచిన ప్యారసాని రాములు గీతా విశారత డాక్టర్ ఆశు గోయల్ చేతుల మీదుగా పురస్కారాన్ని, సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షుడు టి.స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్క నర్సింలు, ఇతర సభ్యులను ఆయనను అభినందించారు.

## పార్టీ బలోపేతానికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలి

**మేకల సారంగపాణి**

**తార్నాక, జూన్ 1 ప్రభాతవార్త :** తార్నాక డివిజన్‌లో బిజేపీ బలోపేతానికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని నియోజక వర్గం కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఆదివారం లాలాపేట్‌లో తార్నాక డివిజన్ బిజేపీ కమిటీ పాత, కొత్త సభ్యుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేకల సారంగపాణి మాట్లాడుతూ డివిజన్ పాత, కొత్త కమిటీ సభ్యులందరు కలిసి కట్టుగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా గుర్తిస్తుందన్నారు.డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కందాడి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వీరన్న, ప్రవీణ్ గౌడ్, రాము వర్మ, మమత, అజయ్ ముదిరాజ్, మహేష్,ప్రమోద్‌కుమార్,ఆశ మౌతూరి, గణేష్ కుమార్, క్రాంతి కుమూర్, విజయలక్ష్మి, బండారి శ్రీనివాస్, నందముదిరాజ్ విష్ణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధే మా అభిమతం

**కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్**

అమెరికాలోని డల్లాస్‌లో ప్రిస్కోలో యాదవ కమ్యూనిటీ మీట్ అండ్ గ్రీట్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్01) : తాము అధికారంలో లేకున్నా తెలంగాణ అభివృద్ధే తమ అభిమతని, తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలన్నదే తమ విధానమని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ అన్నారు. అమెరికాలోని డల్లాస్‌లో ప్రిస్కోలో యాదవ కమ్యూనిటీ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి రవీందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి దేశ విదేశాల్లో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ ప్రజలు స్ఫూర్తిని పొందే విధంగా పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆరన శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి చెందిందని, అధికారంలో ఉన్నా లేకపోయినా తెలంగాణ అభివృద్ధి తమకు ముఖ్యమని అన్నారు. పార్టీకి రానున్న కీలక దశలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని మళ్లీ పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ యాదవ్, రిషి యాదవ్, నిఖిల్ యాదవ్, ఉదయ్ యాదవ్, కమ్యూనిటీ నాయకులు బీఆర్ఎస్ ఎన్నారై వింగ్ యూఎస్ఏ ద్వారా ఆర్కిడ్ వేదిక వద్ద కిక్ ఆఫ్ మీట్ జరిగిందని షాద్‌నగర్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేముల భరత్, ఆశిష్ యాదవ్, జగ్గు యాదవ్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



: కార్యక్రమంలో మాట్లాడుతున్న వై.రవీందర్ యాదవ్

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే యాదయ్య



ఇందిరమ్మ ఇళ్ళమంజూరీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

**నవాబుపేట జూన్1,ప్రభాతవార్త :** ఇల్లు లేని ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగ్యాడలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇళ్ళ మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనలను ఘనంగా సన్మానించారు.అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం ఇళ్ళ నిర్మాణంలో ప్రత్యేక చొరవచూపుతోందని అన్నారు. ఈ నేపథ్యంలోనే వేగంగా ఇళ్ళ మంజూరు చేయడం యుద్ధప్రాతిపాధికన ఇళ్ళ నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాలునిర్వహించడంజరుగుతోందని ఆయన చెప్పారు. ఇళ్ళు మంజూరైప వారందరు శ్రమకోర్చి నిర్మాణాలు చేయించాలని సూచించారు. ప్రభుత్వంసూచించినవిధంగా నిర్మాణం చేయించినట్లయితే నిధులు సరిపోతాయని అందుకోసంనిర్మాణాలు చేస్తున్న వారు సమన్వయంతో వ్యవహరించి స్వంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఆయన అన్నారు. నాయకులు చిద్దంమల్లేశం,రాంచంద్రారెడ్డి,దాసుగౌడ్, జంగయ్య, మానిక్యం పాల్గొన్నారు.

ప్రభుత్వభూముల్లో అక్రమ తవ్వకాలు జరుపరాదు.

## తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు: సిఐ శ్రీనివాస్‌రెడ్డి



**పరిగి.జూన్ 1 ప్రభాతవార్త.**ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ తవ్వకాలు జరిపిచట్టపరమైన చర్యలు తప్పవని పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారంనాడు పరిగి పోలిస్‌స్టేషన్‌లో విలేఖరులసమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగఆయనమాట్లాడుతూ దోమ మండల పరిదిలోని దిర్సంపలి గ్రామశివారులోగల ప్రభుత్వ భూముల్లో శ్రీసాయిక్రిష్ణ స్టోన్ క్రషర్ యజమాని నాగిరెడ్డి నియమ నిబందనలకువిరుద్దంగా అక్రమంగా తవ్వకాలు జరిపి పేలుడుపదార్దాలతో రాయిని తీసి ఇట్టి రాయితో కంకర చేసి అమ్ము తున్నాడు.ఈ విషయంపై గ్రామస్తులు, అధికారులు సమాచారం ఇవ్వడంతో 31.5.2025 నాడుతాండూర్ మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్య నారాయణ,దోమడిప్యూటి తహసిల్‌దార్ నర్సిములు, రెవెన్యూ సిబ్బంది, దోమపోలీసులు వెళ్ళి మైనింగ్ జరుపుతున్న ప్రభుత్వభూములను పరిశీలించినట్లు తెలిపారు.వీరు పరిశీలిన జరుపుతున్న సమయములో 3 ఇటాచిలు,1 ట్రాక్టర్‌లు ఉండగా వాటిని అదుపులోకి తీసుకొని నాయబ్ తహసిల్‌దార్ పోలిసులకు అప్పటించినట్లు తెలిపారు.అలాగే మైనింగ్‌లో బ్లాస్టింగ్‌కు వాడుతున్న కంప్రెషర్‌వైర్‌లు స్వాదీనం చేసుకొన్నట్లు తెలిపారు.మైనింగ్ చేస్తున్న ఆరుగురు సిబ్బందిపై కేసునమోదు చేసి వారిని అదుపులోకితీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐతెలిపారు .మైనింగ భూమినిలీజుకుతీసుకొని నడుపుతున్న కొప్పులనాగి రెడ్డిపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో దోమ ఎస్ఐ ఆనంద్,పరిగి ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో పాము,తాబేళ్ల పట్టివేత

**శంషాబాద్.జూన్1,ప్రభాతవార్త:** బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చినఇద్దరు ప్రయాణికులనుండి37 విషపూరి తసర్పాలతోపాటు తాబేళ్లను కస్టమ్స్ అధికారులుస్వాధీనం చేసు కున్నారు .నిందితులుబ్యాంకాక్‌నుండి విషపూరిత సర్పాలను ముంబాయికి తరలిస్తున్నట్లు గుర్తించిన కస్టమ్స్ అధికారులు వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు.నిందితులుషేక్ అల్తాఫ్. షేక్ నిజా ముద్దీన్, అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు. ఇండిగో విమానంలో వచ్చిన వీరి వద్ద నుండి ప్రాణాలతో ఉన్న 28 రెడ్ టైల్డ్ బాంబు పిట్ వైపర్లు. మూడు స్పైడర్ పెయిల్డ్ హార్న్మడ్ వైపర్లు. ఆరు తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీరు తమ వెంట తెచ్చుకున్న లగేజీలో వీటిని రహస్యంగా దాచి ఉంచారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



: ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్1 :** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు వాటిని అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం షాద్‌నగర్ తాలుకా చైర్మన్, మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రాంరెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కోరారు. హైదరాబాద్‌లో ఆయనను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నెరవేర్చాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్సీ కోదండరాం సానుకూలంగా స్పందించారని వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఉద్యమకారుల డిమాండ్ల గురించి వివరిస్తూ నియోజకవర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు, ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు పదిలక్షల ఆరోగ్య బీమా సౌకర్యం, తెలంగాణ ఉద్యమకారుల కొరకు రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యమకారులకు 250 చ.గజాల ఇంటి స్థలం కేటాయించాలని, ఉద్యమకారులకు గౌరవ భృతి చెల్లించాలని కోరారు. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేయాలని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారులకు సరైన గౌరవాన్ని ఇవ్వాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో టీజీ శ్రీనివాస్, ఆర్ల యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, ఎ.రాజు, బాలు నాయక్, జాంగారి నర్సింలు, రవికుమారన గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**జిల్లెడుచౌదరిగూడ, జూన్, 1(ప్రభాతవార్త:** జిల్లెగు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికోసంనిరంతరంకృషిచేస్తుందని అన్నారు. పేదరిక నిర్మూలనకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో తపనపడు తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందువల్లనే అనేక నిధులు గ్రామాల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్నారని అన్నారు. రభొయే రోజుల్లో మరిన్ని నూతన పథకాలు ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజి సర్పంచ్ లక్ష్మీసుధా, నర్సింహులు, అశోక్, నవీన్‌గౌడ్, వెవకటేష్‌యాదవ్, చందు, ఆనంద్ పాల్గొన్నారు.